# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ గురువారం 10 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 260

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ




- వరుసగా రెండోసారి రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- తగ్గనున్న గృహ, వాహన రుణాల వడ్డీల భారం
- ద్రవ్యపరపతి కమిటీ నిర్ణయాలు ప్రకటించిన గవర్నర్ మల్హోత్రా
- బంగారం రుణాలపై ఆంక్షలు విధించే యోచనలో ఆర్‌బిఐ




## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

# మోడీతో దేశానికి తీవ్ర నష్టం

తెలంగాణ గడ్డపై భాజపాను అడుగుపెట్టనివ్వబోమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

- ఆయనను తప్పిస్తేనే దేశానికి మోక్షం
- రాహుల్ ఆదేశాలతో కులగణన చేపట్టాం
- తెలంగాణ విముక్తికి పటేల్ కారణం
- తెలంగాణ ఇచ్చిన సోనియా ధన్యురాలు
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో రేవంత్ వ్యాఖ్యలు



అహ్మదాబాద్ ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. మోడీని తప్పిస్తే తప్ప దేశానికి విముక్తి లేదని అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన సమయమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాడనే లోక్‌సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్ప.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

కాంగ్రెస్ గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన -టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం

తెలంగాణే అని గర్వంగా తెలిపారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన

- కులగణన తేలితేనే ఆయావర్గాలకు న్యాయం
- వారి వాటా వారికి దక్కడంలో అవకాశం
- అలాంటి ప్రయత్నాలను అడ్డుకుంటున్న బిజెపి
- రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సదస్సులో రాహుల్



రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు.

అహ్మదాబాద్: కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్నారు. ఏం సంస్థలలో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదన్నారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీస్తే కూడా ఇది తెలుస్తుందన్నారు. ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించుకునేందుకు మనమంతా కలసి పోరాడాలని అన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన 84వ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యాంగం, మన ఐడియాలజీ అని, దానిని మనమే కాపాడుకోవాలన్నారు. కాంగ్రెస్ ఐడియాలజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ కార్యకర్తలు మన రాజ్యాంగాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఇది తన బాధ్యత అన్నారు. బీజేపీ తమ వ్యవస్థ మీద దాడి చేస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణాలో కులగణ అంశంపై స్పందించారు. కులగణనపై మంచి స్పందన వచ్చిందన్నారు. మైనార్టీలు,

మిగతా 2లో

## వృద్ధిరేటులో అట్టడుగున తెలంగాణ

### కాంగ్రెస్ నిర్వాకంపై మండిపడ్డ కెటిఆర్



**హైదరాబాద్:** జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు. సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

## రష్యా తరపున యుద్ధంలో చైనీయులు.. ఉక్రెయిన్ ఆరోపణ



**ఇంటరన్నెట్‌డెస్క్:** ఉక్రెయిన్- రష్యాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలోనే ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. కీవ్‌తో మాస్కో చేస్తున్న పోరాటంలో చైనా పౌరులు కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈమేరకు ఆరోపణలు చేశారు. తమ బలగాలు ఇద్దరు చైనీయులను అదుపులోకి తీసుకున్నాయని ఓ వీడియోలో ఆయన పేర్కొన్నారు. రష్యా సైన్యంతో కలిసి పోరాడుతున్న ఇద్దరు చైనీయులను డోనెట్స్క్ ప్రాంతంలో తమ దళాలు బంధించాయని జెలెన్‌స్కీ తెలిపారు. వారి వీడియోలను తమ వాళ్లు చిత్రీకరించారని వెల్లడించారు. వారి వ్యక్తిగత డేటా, బ్యాంకు కార్డులతో సహా ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. తమ దళాలు మొత్తం ఆరుగురు చైనీయులతో పోరాడగా.. ఇద్దరిని బంధించారన్నారు. రష్యా సైన్యంలో చైనీయుల సంఖ్య మరింతమంది ఉన్నారనే సమాచారం తమకు ఉందన్నారు. దీంతో యుద్ధాన్ని ముగించాలనే ఉద్దేశం అధ్యక్షుడు పుతిన్ కు లేదని స్పష్టమవుతోందన్నారు. ప్రపంచ శాంతిని కోరుకునే దేశాలు దీనిపై స్పందించాలన్నారు. ఈ పౌరులను చైనా ప్రభుత్వం పంపించి ఉండదని, వారే రష్యా దళాలతో ఒప్పందం కుదుర్చుకుని ఉండవచ్చని ఉక్రెయిన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి అభిప్రాయపడ్డారు. ఈ ఆరోపణలపై డ్రాగన్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, దీనిపై చైనా తప్పక వివరణ ఇవ్వాలని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రి సైబిగా పేర్కొన్నారు. తాజా ఘటనపై అమెరికా స్పందించింది. ఇది తమను కలవరపాటుకి గురిచేసిందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి టామీ బ్రూస్ పేర్కొన్నారు. కీవ్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు చైనా మద్దతు ఉందనేది దీనిద్వారా తెలుస్తోందన్నారు. ఇదిలాఉండగా.. ఉక్రెయిన్‌తో యుద్ధంలో భాగంగా రష్యాకు ఉత్తరకొరియా పూర్తి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా భారీసంఖ్యలో సంప్రదాయ ఆయుధాలను, 10-12వేల మంది వరకు బలగాలను పంపిందని పాశ్చాత్య మీడియా గతంలో వెల్లడించింది.

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మోహరింపు ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్




## కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు




కెసిఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం ఎదరుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు.

## పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం రెండు నెలల్లో పూర్తి చేయండి

- వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి పంపండి
- సుప్రీంకోర్టు ఆదేశం.. హైకోర్టు తీర్పునకు సమర్థన
- పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు అవసరం లేదు
- రిక్రూట్‌మెంట్ బోర్డు పిటిషన్ డిస్మిస్

రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న జారీచేసిన నోటిఫికేషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది.



దిల్లీ:రాష్ట్ర ప్రభుత్వం 15,644 పోలీస్ కానిస్టేబుళ్ల నియామకం కోసం 2022 ఏప్రిల్ 25న జారీచేసిన నోటిఫికేషన్‌కు సంబంధించిన కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. తెలంగాణ స్టేట్‌లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిపిన జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం దాన్ని డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది. హైకోర్టు తీర్పు ప్రకారం వివాదాస్పద ప్రశ్నలను నిపుణుల కమిటీకి ప్రతిపాదించి రెండు నెలల్లోపు మొత్తం నియామక ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించింది. మరోవైపు ఇప్పటికే పూర్తయిన నియామకాలపై ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది.

పోలీస్ రిక్రూట్‌మెంట్‌బోర్డు 15,644 కానిస్టేబుల్ పోస్టుల నియామకానికి 2023 ఏప్రిల్ 30న నిర్వహించిన పరీక్షలో ప్రశ్నలు తప్పుగా ఉన్నాయని అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఆ సంస్థ ప్రిలిమినరీ కీని నిపుణుల కమిటీకి ప్రతిపాదించి దాని సిఫార్సుల ఆధారంగా 2023 మే 30న తుది కీ విడుదల చేసింది. కొందరు అభ్యర్థులు దాన్ని సవాల్‌చేస్తూ హైకోర్టును ఆశ్రయించడంతో ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్లపై విచారించి నాలుగు ప్రశ్నలను తొలగించాలని ఆదేశించింది. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆ తీర్పును సవాల్‌చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా.. అది ఏకసభ్య ధర్మాసనం తీర్పును పక్కనపెట్టింది. మొత్తం 12 ప్రశ్నలను ఉస్మానియా యూనివర్సిటీ, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సంయుక్తంగా ఏర్పాటు చేసే స్వతంత్ర నిపుణుల కమిటీకి నివేదించాలని

2024 జనవరి 1న ఆదేశించింది.

ఆ కమిటీ ఈ ప్రశ్నలను నాలుగు వారాల్లోపు పరిశీలించి రిక్రూట్‌మెంట్ బోర్డుకు సిఫార్సు చేయాలని తీర్పు ఇచ్చింది. దాని ఆధారంగా కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించింది. దాంతో బోర్డు హైకోర్టు తీర్పును సవాల్‌చేస్తూ 2024 జనవరి 24న సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

వేగుచుక్క

# మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం



హైదరాబాద్: నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు- చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# ఆదాయ మార్గాలపై దృష్టి సారించండి

నమోదైందని.. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదన్నారు.. జీఎస్టీలో 4.9శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైందన్నారు. కొత్త పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది.. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 2023-24 కంటే 2024-25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు- వసూలయ్యాయని అధికారులు తెలిపారు...

# మద్యం ఆదాయం తాకట్టుతో 32 వేల కోట్ల అప్ప

తిరుపతి:గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారంటూ ఏపీ ఆబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావేరి సమావేశ మందిరంలో ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.. ఈ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. 2014-19 మధ్య ప్రజలకు ఇబ్బంది లేని విధంగా టీడీపీ ప్రభుత్వంలో ఎక్సైజ్ పాలసీ తీసుకొచ్చి అమలు చేశాం.. కానీ, 2019- 24 మధ్య కాలంలో ఐదేళ్లుఎ క్సైజ్ వ్యవస్థను నాశనం చేశారు. మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారు. కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్చిన్నం చేశారు. రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపారు. మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దారు అంటూ విరుచుకుపడ్డారు.. ఇక, గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయని మంత్రి అన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగింది.. సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగగా మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయాం. నాసిరకం సొంత బ్రాండ్ల కారణంగా లక్షల మంది అనారోగ్యం బారిన పడగా, పలువురు కిడ్నీ, లివర్ సమస్యల బారిన పడ్డారని విమర్శించారు.. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ద్వారా నాసిరకం బ్రాండ్లకు స్వస్తి పలకడం జరిగింది. 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం

చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టాం.. పాత బ్రాండ్లను తిరిగి పునరుద్ధరించాం. 350కి పైగా బ్రాండ్లు ఏపీలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు.. మద్యం ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేయడం వలన అక్రమ రవాణా ఆగింది అన్నారు కొల్లు రవీంద్ర. గతంలో ఉన్న బెల్టు షాపులపై కూడా చర్యలు తీసుకోవడంతో దాదాపు నిర్మూలించాం.. గత ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను విచ్చిన్నం చేసి న్ఫోర్స్మెంట్ కూడా సరిగా లేకుండా పోయింది. నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం అని వెల్లడించారు.. గంజాయి నిర్మూలన కోసం హోమ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు- చేసుకున్నాం.. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నాం.. గతంలో మద్యం ఆదాయాన్ని తాకట్టు- పెట్టి 32 వేల కోట్ల అప్పులు చేశారు.. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారు. క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో దాదాపు లక్ష కోట్ల లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగు తోందన్నారు.. కానీ కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్స్ అందుబాటు-లో ఉంచి పారదర్శకతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. మరోవైపు ఆన్ లైన్ ఇండెంట్, ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో పారదర్శకతకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

హైదరాబాద్: పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్చే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీ-ఆర్ ఊచించారు.




# దేశానికి ఆదర్శంగా తెలంగాణ కులగణన



ఆదివాసులు, గిరిజనుల కోసం కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. జాతీయ జన గణన చేసే వరకు

పోరాటం చేస్తామన్నారు. తెలంగాణలో కుల గణనపై రేవంత్ రెడ్డి నాకు వివరించారు. తెలంగాణలో ఓసీలు, బీసీలు మైనార్టీలు ఎంత అనేది తేలింది. తెలంగాణ లో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నాం. దేశానికే ఆదర్శంగా నిలిచాం. రాష్ట్రంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసులకు సరైన ప్రాతినిధ్యం లేదని స్పష్టమైంది. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు. వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం' అని రాహుల్ గాంధీ అన్నారు. దేశ జనాభాలోని 90 శాతం మంది జనాభాకు సరైన ప్రాతినిధ్యం లేదు. 90 శాతం మంది జనాభా అవకాశాలను లాగేసుకున్నారు. మీరందరూ లేకుండానే భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ చేయగలడా? అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, అంబేద్కర్, గురునానక్, కబీర్ ఆలోచనల రూపం భారత రాజ్యాంగం అని రాహుల్ గాంధీ అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏళ్ల నాటి పుస్తకంగా భావించరాదని.. వేలాది సంవత్సరాలుగా భారత దేశ ప్రజల ఆలోచన విధానమే భారత రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజస్థాన్ లో సీఎల్పీ నేత దళితుడని.. గుడిలోకి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారన్నారు. ఆయన గుడికి వెళ్లిన పాపానికి గుడిని శుభ్రం చేశారని అన్నారు. ఇది బిజెపి ఆలోచనా విధానామని, కానీ తమ కార్యకర్తలు దళితులు, ఆదివాసులు అందరికీ గౌరవం ఇస్తారని చెప్పారు. దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్సరే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేం దుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. అక్కడ ఓటరు జాబితా కోరితే ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఇకపోతే మోదీకి అత్యంత సన్నిహితుడైన ట్రంప్ టారిఫ్‌లతో ఆర్థిక ఉత్పాతం దూసుకు వస్తోందని హెచ్చరించారు. బంగ్లా తాత్కాలిక సారథితో సమావేశంలోనూ మోదీ నోరు మెదపలేదని అన్నారు. ఎప్పుడూ తనగురించి గొప్ప చెప్పుకునే మోదీ తన దారేందో చెప్పరని, కానీ ఇందిరా ఓ సమయంలో తనది భారత్ దారని గర్వంగా చెప్పారని గుర్తు చేశారు. ఈ వేదికపై సోనియా, అంబికా సోనీ, ఖర్గే, కెసి వేణుగోపాలు, సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

న్యూఢిల్లీ: ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ-(ఏఐసిసి) సమావేశాలు జరుగుతున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలనుకుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియంత్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు..

బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు.

ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది.

# ట్రంప్ తీరుపై సర్వత్రా నిరసనలు



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలపై విదేశాల్లోనే కాదు.స్వదేశంలోనూ తీవ్రవిమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే అమెరికాలో పలు నగరాల్లో ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రదర్శనలు చేసారు. ట్రంప్ తీరుతో దేశీయ ఆర్థిక రంగం కుదేలవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అలాగే ప్రపంచ దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాల ప్రభావంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు.. ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉందని విమర్శలు చెలరేగాయి. భారీగా అసంబద్ధమైన టారిఫ్‌లను విధించి.. ప్రపంచం మొత్తంపై ఆర్థికయుద్ధం ప్రకటించారు. వాణిజ్య భాగస్వామిగా, మార్కెట్‌గా, పెట్టుబడులకు అనుకూలంగా మన దేశంపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసేలా ముందుకువెళుతున్నారని విమర్శలు వస్తున్నాయి. టారిఫ్‌ల పాలసీ పెట్టుబడులు ఆపేలా, వినియోగదారులు వ్యయాలు నిలిపేసేలా, అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఇవి సాగుతున్నాయని అక్మెన్ అభిప్రాయపడ్డారు.ఇవి పెదదారి పట్టకుండా చూసుకోవాల్సి ఉంది. ఆర్థికమాంద్యం ప్రమాదం ఉందని జేపీ మోర్గాన్ సీఈవో జెమి డిమోన్ తాజాగా అభిప్రాయపడ్డారు. ఆయన వాటాదారులకు విడుదల చేసిన వార్షిక లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. భారత్ వంటి దేశాలను తన దారిలోకి తెచ్చుకొనేకంటే.. వాటితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాలని ఆయన సూచించారు. ఇక భారత్ వంటి నాన్ అలైన్ దేశాల విషయంలో అమెరికానే స్నేహహస్తం చాచి సన్నిహిత సంబంధాలు ఏర్పర్చుకోవాలన్నారు. కీలక వాణిజ్య భాగస్వాములతో లోతైన వాణిజ్య సంబంధాలు కలిగి ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరంగా మంచింది. అమెరికా కూటమిలో భాగస్వాములు కాకుండా ఉన్న నాన్ అలైన్ దేశాలైన భారత్, బ్రెజిల్ వంటి వాటితో సన్నిహితంగా ఉండాలి. వారికి వాణిజ్యం, పెట్టుబడుల్లో అమెరికా స్నేహహస్తం అందించాలని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో విధించిన టారిఫ్‌లు ద్రవ్యోల్బణాన్ని పెంచొచ్చు. అది ఆర్థికమాంద్యానికి దారితీయడానికి చాలా అవకాశాలున్నాయి. ఆర్థిక వ్యవస్థ చెప్పుకోదగ్గ స్థాయిలో కుదుపులకు లోనవుతుంది. ఇందులో పన్ను సంస్కరణలు, డీ రెగ్యులేషన్లకు దారితీయడం సానుకూల అంశాలైతే.. పన్ను, వాణిజ్యయుద్ధం, ఏమాత్రం తగ్గుముఖం పట్టని ద్రవ్యోల్బణం, ఆర్థిక లోటు-, ఆస్తుల విలువల గణనీయంగా పెరగడం, అస్థిరత వంటివి ప్రతికూలాంశాలుగా ఆయన విశ్లేషించారు. పన్నుల పెంపు వల్ల దిగుమతి చేసుకొనే వస్తువులే కాదు.. దేశీయంగా తయారైన వాటి ధరలు కూడా పెరుగుతాయన్నారు.

ఇవి స్వల్పకాలం కనపడతాయి. ముఖ్యంగా దేశీయ ఉత్పత్తుల ఇన్‌పుట్ ధరలు, డిమాండ్ రెండూ పెరుగుతాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు అతిపెద్ద

మద్దతుదారుగా నిలిచిన సంపన్నుడు బిల్ అక్మెన్ కూడా టారిఫ్‌లను తప్పుపట్టారు. ట్రంప్ విధానాలు వాణిజ్య భాగస్వామిగా అమెరికాపై మిత్ర దేశాలకు ఉన్న నమ్మకాన్ని ఇవి దెబ్బతీస్తాయన్నారు. దీనికి ట్రంప్ కార్యవర్గం టారిఫ్‌లను గణించడానికి ఎంచుకొన్న మార్గం కూడా తప్పని వెల్లడించారు. తప్పుడు లెక్కల కారణంగా ప్రపంచ ఆర్థికవ్యవస్థను కిందకు లాగుతున్నారని మండిపడ్డారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపార దిగ్గజాల విశ్వాసాన్ని ట్రంప్ కోల్పోయారు. ఆయన్ను నమ్మిన దేశం, ప్రజలు తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటారు. ఇందుకోసం కాదు ఆయనకు ఓటేసిందని గుర్తించాలని హెచ్చరిస్తున్నారు.

# గ్యాస్ ధరలతో అదనపు భారం

## పెరుగుతున్న ధరలతో తీవ్ర ప్రభావం



**హైదరాబాద్:** పెరిగిన పెట్రో,గ్యాస్ ధరలతో వాహనదారులు గొల్లుమంటున్నారు. తెల్లారేసరికి ఎంత పెరుగుతుందో అన్న ఆందోళనలో ఉన్నారు. ఇటీవల పెరిగిన ధరలతో ఒక్కో వాహనదారుడిపై కనీసం 300 వరకు అదనపు భారం పడుతుందని అంచనా వేస్తున్నారు. ఇవి కాక రవాణారంగంపై పెరుగుదల ప్రభావం పడుతోంది. దీంతో నిత్యావసర ధలరు విపరీతంగా పెరిగాయి. గతంలో మహా అయితే ఏడాదిలో రెండుసార్లు ఇంధనం ధరలు పెరిగేవి. ఇప్పుడేమో తెల్లవారితే ధరల్లో మార్పు కనిపిస్తోంది. అప్పట్లో ధరల పెరుగుదల తెలుసుకుని వినియోగదారులు ముందుగానే పెట్రోల్, డీజల్ పోయించుకునేవారు. ఇప్పుడు ముందు రోజు పెట్రోల్ పోయించుకున్న ధరకు, మరుసటి రోజుకు గమనిస్తే మనకు తెలియకుండానే పైసల్లో పెరుగుతోంది. ఈ పైసలే.. రోజుల వ్యవధిలో రూపాయిల్లోకి చేరుతున్నాయి. పెట్రోల్ నిత్యావసర సరుకులా మారింది. ఈ క్రమంలో పెరుగుతున్న ధరలు భారంగా మారుతున్నాయి. పరోక్ష భారం కూడా ఎక్కువే.పెట్రోల్, డీజల్ ధరలు రోజు వారీగా చూసినప్పుడు పెరుగుదల పైసల్లోనే కనిపిస్తోంది. ప్రత్యక్షంగా వినియోగదారుడిపై దాని ప్రభావం అంతగా కనిపించదు.

కానీ, వాటి ధరల పెంపుతో రవాణా ఛార్జీలు, వస్తువుల తయారీపై భారం పడుతోంది. డీజల్ ధర పెరుగు దలతో వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ట్రాక్టరు, హార్వెస్టర్ అద్దె ధరలు పెరిగి పెట్టుబడి

ఖర్చులు పెరుగుతున్నాయి. ఇవన్నీ వాహనాల్లేని వినియోగదారులపైనా భారం పడుతున్నాయి. ఇకపోతే తాజాగా వంటగ్యాస్ సిలెండర్లు,పెట్రోల్, డీజిల్ పై వడ్డింపు మొదలైంది. ప్రభుత్వం సోమవారం ఎల్ పిజి ధరను రూ. 50 పెంచింది. ఉజ్వల వినియోగదారులతో పాటు, సాధారణ ప్రజలకూ కూడా గ్యాస్ సిలెండర్ ధర పెరుగుతుంది. అలాగే, పెట్రోలు, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీని కేం ద్ర ప్రభుత్వం 2 రూపాయలు పెంచింది. కొత్త ధరలు ఏప్రిల్ 8 నుంచే అమలులోకి వచ్చాయి. ఉజ్వల పథకం లబ్దిదారులకు ప్రస్తుతం రూ. 500 గా ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక రూ. 550 చెల్లించాలి. అలాగే సాధారణ వినియోగదారులకు ప్రస్తుతం 803 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్‌కు ఇక 853 రూపాయలు చెల్లించాలి. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ప్రస్తుతం గ్యాస్ సిలెండర్‌కు రూ. 855 రూపాయలు చెల్లిస్తున్న వినియోగదారులు ఇక రూ. 905 చెల్లించవలసి ఉంటుంది.

చమురు మార్కెటింగ్ కంపెనీలు ఏటా 43 వేల కోట్ల రూపాయలు నష్టపోతున్న కారణంగానే ఎల్ పిజీ ధరలు పెంచవలసి వచ్చినట్లు కేంద్రమంత్రి హర్దీప్ పురి వివరించారు. పెట్రోల్, డీజిల్

పై ఎక్సైజ్ సుంకం పెంచడం వల్ల రీటైల్ ధరల పై ఎలాంటి ప్రభావం పడదని రెవిన్యూ విభాగం నోటిఫికేషన్ లో పేర్కొంది.

# కీలక వడ్డీరేట్లను సవరించిన ఆర్‌బిఐ

ముంబై: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ మళ్లీ సవరించింది. వరుసగా రెండోసారి రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగొచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనూ కీలక వడ్డీరేట్లను కేంద్ర బ్యాంకు 25 బేసిస్ పాయింట్లు- తగ్గించిన సంగతి తెలిసిందే. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు- తగ్గించి నట్లు- ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపోరేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు- తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది. దీని వల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటను 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు- ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు. తగ్గింపు నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు ఆర్‌బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ సందర్భంగా స్థిర విధానం నుంచి సర్దుబాటు వైఖరికి మరాలని కమిటీ నిర్ణయి ంచినట్లు తెలిపారు. వడ్డీరేటు తగ్గింపుతో గృహ, వాహన, ఇతర రుణాల వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక అనిశ్చితులు పెట్టుబడులు, వినిమయంపై ప్రతికూల ప్రభావం చూపించ నున్నాయి. ఫలితంగా వృద్ధి రేటు నెమ్మదించొచ్చని కూడా గవర్నర్ అభిప్రాయపడ్డారు. అధిక సుంకాలతో ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడనుంది. తయారీ రంగం పునరుద్ధరిస్తున్న సంకేతా లు కన్పిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు- 6.5శాతంగా నమోదయ్యే అవకాశాలున్నాయి. తొలి త్రైమాసికంలో 6.5శాతం, రెండో త్రైమాసి కంలో 6.7శాతం జీడీపీ నమోదవ్వొచ్చని అంచనా. మూడు, నాలుగు త్రైమాసికాల్లో వృద్ధిరేటు వరుసగా 6.6శాతం, 6.3శాతం ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# ఘనంగా "వాణి విద్యాలయం" వార్షికోత్సవం.









### చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి.

### పాఠశాల చైర్మన్ డాక్టర్ ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్.

**వేగుచుక్క న్యూస్, బీబీపేట్, ఏప్రిల్ 9:**

మండల కేంద్రంలోని వాణి విద్యాలయం హైస్కూల్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉప్పునూతల శ్యామ్ రాజ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి భారత పౌరులని, విద్యార్థులు చదువు తో పాటు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొనాలని, శారీరక, మానసిక ఆనందాన్ని పొందాలని అన్నారు. విద్యార్థులు చదువులో, క్రీడల్లో బాగా రాణించి తల్లిదండ్రులకు, తమ పాఠశాలకు, గ్రామానికి, రాష్ట్రానికి, తద్వారా మన దేశానికి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమకు సాధ్యమైనంత మేరకు సామాజిక సేవా కార్యక్రమాలు పాల్గొనాలని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ రాజ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ, క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం అనంతరం ప్రముఖ మెజీషియన్ సంతోష్ తన మ్యాజిక్ కార్యక్రమాలతో పిల్లలని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అలరించారు. నర్సరీ విద్యార్థుల నుండి మొదలు అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు వివిధ సినిమా, ఫోక్ పాటలపై డాన్స్ లు చేసి అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమం ఉదయం నుండి రాత్రి వరకు నిర్విరామంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల చైర్మన్, ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ నాగరాజ్ గౌడ్ ఉప్పునూతుల, పాఠశాల గౌరవ అధ్యక్షురాలు లక్ష్మమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ శ్యామ్ రాజ్ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఉప్పునూతుల శ్రీదేవి, పాఠశాల ఇంచార్జ్ రవికిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, సంధ్యా, స్వప్న, మహేశ్వరి, నిహారిక, నిశాంత్, మమత, రజిత, మౌనిక, రేణుక పాల్గొన్నారు.

# దోపిడీ, పీడనలు లేని "సమసమాజం" కోసం పోరాడండి.

### పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ పిలుపు.

### ఉస్మానియా అరుతార జార్జిరెడ్డి వర్ధంతి,రాజ్యంగా నిర్మాత డా" బిఆర్. అంబేద్కర్ జయంతి సభ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 9:**



విద్యార్థులు జార్జిరెడ్డి, బిఆర్. అంబేద్కర్ స్ఫూర్తితో దోపిడీ, పీడనలు లేని "సమసమాజం" కోసం పోరాడాలని పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సుధాకర్ పిలుపునిచ్చారు. పిడిఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బుధవారం సాంఘిక విప్లవకారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు. సభా అధ్యక్షతగా డాక్టర్ కర్క గణేష్, ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జార్జ్ రెడ్డి ఫోటోలకు పూలదండలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎం. సుధాకర్ మాట్లాడుతూ, మన కాలపు వీరులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, కామ్రేడ్ జార్జిరెడ్డి వర్ధంతి ఏప్రిల్ 14నే కావడం విశేషమన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి జీనా హైతో మర్నా సీఖో, కదం కదం ఫర్ లడ్నా సీఖో అనే రణనినాదాన్ని విద్యార్థి లోకానికి అందించి, విద్యార్థుల్లో చైతన్య జ్వాలలు రగిలించాడని గుర్తుచేశారు. విద్యార్థుల హక్కులు, శాస్త్రీయ విద్యాసాధన, సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడారన్నారు. కామ్రేడ్ జార్జిరెడ్డి విద్యార్థుల్లో ప్రగతిశీల భావాలు పెంపొందిస్తూ ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్, ఏబీవీపీ లాంటి మతోన్మాద శక్తులకు సింహస్వప్నం అయ్యాడన్నారు. 1972 ఏప్రిల్ 14న మతోన్మాద గుండాలు కుట్రచేసి కామ్రేడ్ జార్జిరెడ్డిని హత్య చేశారన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితాంతం స్త్రీలు, దళితులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల ప్రజలపై జరుగుతున్న వివక్షతలకు వ్యతిరేకంగా పోరాడాడన్నారు. కుల నిర్మూలన కొరకు కులాంతర వివాహాలు విరివిగా జరగాలని, ప్రభుత్వాలు కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని కోరాడన్నారు. బీజేపీ ప్రభుత్వం సమాజంలో పెంచి పోషిస్తున్న అసమానతలకు వ్యతిరేకంగా, పాఠ్య పుస్తకాల్లో ప్రవేశపెడుతున్న అశాస్త్రీయ, మూఢత్వ, మతోన్మాద భావజాలాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులంతా అంబేద్కర్, జార్జిరెడ్డి ల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నగర నాయకులు సృజన్, పాలిటెక్నిక్ కాలేజీ నాయకులు శ్రీకాంత్, తరుణ్ లతో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభం.

### నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 09**



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ లైబ్రరీ విభాగాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థిని, విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం ఇంటర్నెట్ సేవలతో కూడిన డిజిటల్ లైబ్రరీ కోసం కలెక్టర్ ప్రత్యేకంగా రూ. ఐదు లక్షల నిధులను సమకూర్చారు. ఈ నిధులతో ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన పది కంప్యూటర్లతో డిజిటల్ లైబ్రరీని నెలకొల్పారు. దీనిని ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అనేక మంది నిజామాబాద్ జిల్లాకు చెందిన యువతీ యువకులతో పాటు ఇతర జిల్లాల నుండి కూడా నగరానికి వచ్చి జిల్లా కేంద్ర గ్రంథాలయం సేవలను వినియోగించుకుంటున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వారికి డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలు, వివిధ ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షల మెటీరియల్ ను ఆన్లైన్ ద్వారా సేకరించుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ద్వారా వీలు కలిగిందన్నారు. ఉద్యోగార్థులు దీనిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు అవసరమైన మరిన్ని బుక్స్, జర్నల్స్ ను సమకూర్చడంతో పాటు డిజిటల్ లైబ్రరీలో అదనపు కంప్యూటర్లను ఏర్పాటు చేయిస్తామని అన్నారు. జిల్లా గ్రంథాలయంలో స్థలం సరిపోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాత డీఈఓ కార్యాలయంలోని పలు గదులను రీడింగ్ రూమ్ గా వినియోగించుకోవడం జరుగుతోందని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న వారి కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, తదితరులు చొరవ చూపి గత నెలలో మధ్యాహ్న భోజన సదుపాయం సమకూర్చడం అభినందనీయమని అన్నారు. జిల్లా గ్రంథాలయం సేవలను వినియోగించుకుని ఇటీవలే సుమారు 160 మంది వరకు యువతీ యువకులు పోటీ పరీక్షలలో ప్రతిభను చాటి వివిధ శాఖలలో ప్రభుత్వ కొలువులు సాధించడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం డిజిటల్ లైబ్రరీ కూడా అందుబాటులోకి వచ్చినందున పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ మరింత మంది పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిజిటల్ లైబ్రరీలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించిన కలెక్టర్, యువతీ, యువకులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, అధికారులు, సిబ్బంది రాజారెడ్డి, నరేష్ రెడ్డి, తారకం, రాజేశ్వర్, శ్రీకాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి రాజకీయ కృతఘ్నుడు

### కెసిఆర్ భిక్షతోనే ఎదిగిన కడియం

### ఎదురుదాడికి దిగిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ: స్టేషన్ ఘన్‌పూర్ రాజకీయం మరింత రసవత్తరంగా మారింది. బుధవారం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయ వేదికపై ఈ స్థాయి వ్యక్తిగత వ్యాఖ్యలు కావడం హాట్ టాపిక్‌గా మారింది. తాటికొండ రాజయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఆయన మాట్లాడుతూ, చనిపోయిన పాము కొస తోకకు ప్రాణం ఉన్నట్టు కడియం రాజకీయం ఉండేది అంటూ ఘాటుగా స్పందించారు. కడియం శ్రీహరికి రాజకీయ జన్మ ఇవ్వడంలో ముందుగా కేసీఆర్ పాత్ర ఉందని, రెండోసారి పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతోనే ఆయనకు ఎమ్మెల్యే టికెట్ లభించిందని రాజయ్య పేర్కొన్నారు. అలాగే, స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాత్రను ప్రస్తావిస్తూ, వేడినీళ్లకు చన్నీళ్ల లాగా రాజేశ్వర్ రెడ్డి వ్యవహరించారు. అభివృద్ధి విషయాల్లో ఆయన పాత్ర గణనీయమైందని అన్నారు. కేసీఆర్ మాటల్లో ఎప్పుడూ కడియం పేరు రాలేదని, అయినప్పటికీ ఆయన తన స్థాయిని మరిచి ప్రెస్ మీట్‌లో సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇక కడియం శ్రీహరి పాలన గురించి మాట్లాడుతూ, ఇప్పుడిది ప్రజాస్వామ్యం కాదు, అక్రమ అరెస్టులతో ఒక వర్గానికి అనుకూలంగా పాలన సాగుతోంది. ప్రజల స్వేచ్ఛలు హరించబడుతున్నాయని ఆరోపించారు. అంతేకాకుండా... రాజకీయ జన్మనిచ్చిన స్టేషన్ ఘన్‌పూర్ ప్రజలకు జీవితాంతం గులామ్‌గిరి చేయాల్సిన బాధ్యత నీ మీద ఉంది అంటూ రాజయ్య హెచ్చరించారు. ఆయన కడియంపై ఆస్తుల విషయమై కూడా ఆరోపణలు చేశారు. దేవనూరు పరిసర ప్రాంతాల్లో బినామీ పేర్లతో భూములు ఉన్నాయా? కుటుంబంతో కలిసి పాలేరు ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నావా? అంటూ ప్రశ్నలు సంధించారు. మొత్తం 23 మంది రైతులకు చెందిన 43 ఎకరాల 38 గుంటల భూమిని బినామీ పేర్లతో స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ, ఇది వాస్తవం కాదా? అంటూ రాజయ్య నిలదీశారు. నీవు పతనమవుతున్న వ్యక్తివి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.



# విడిసి అక్రమాలను ఉపేక్షించం.

### ఉక్కుపాదంతో అణిచివేస్తాం.

### పోలీస్ కమీషనర్ సాయి చైతన్య హెచ్చరిక.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 9:**



జిల్లాలో విడిసి అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం అని, ఉక్కుపాదంతో అణిచివేస్తాం అని పోలీస్ కమీషనర్ సాయి చైతన్య హెచ్చరించారు. బుధవారం ఒక ప్రకటనలో జిల్లాల్లో విడిసి ముసుగులో చేస్తున్న అరాచకాలను వెల్లడించారు. గత 15 సంవత్సరాలక్రితం కొన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం గ్రామభివృద్ధికమిటీలు ఏర్పాటుచేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటుచేసుకున్నారనీ పేర్కొన్నారు. కాలక్రమేణ ఈ గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలను కాకుండా గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు, భూ తగాదాలు, వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు, భార్యభర్తల తగాదాలలో జోక్యం చేసుకోవడం మొదలయిందని పేర్కొన్నారు. పంచాయితీలలో వారు వినని యెడల వారికి దండుగా వేసి, చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకొని, వాళ్ళను పోలీస్ స్టేషన్ కు, న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా గ్రామ ప్రజలను తాము చెప్పినవిధంగా వినాలని, ఎవ్వరూకూడా పోలీస్ స్టేషన్, న్యాయస్థానాన్ని ఆశ్రయించరాదని హుకుం జారి చేస్తున్నారని అన్నారు. తమ మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తాము అని , భయభ్రాంతులకు గురిచేసి, గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటి పేరుతో బెల్టుషాపులు, కూల్ డ్రింక్ షాపులు, కిరాణ షాపు మరియు కోడిగ్రుడ్డు ధర పై యాక్షన్ (వేలం వేయడం) వేయడంలో ఎవరు ఎక్కువధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమముగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తు అక్రమాలను పాలపడుతున్నారని అన్నారు. గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్లు చేసి పంచాయితీలను నిర్వహిస్తారు, అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చుచేస్తారనీ, గ్రామాభివృద్ధి కమిటి నిర్వహించే ఇలాంటి కార్యకలాపాలు పూర్తిగా చట్టవ్యతిరేకం అన్నారు. దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చిన సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహయసహకారాలు పొందాలి కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్లు చెప్పిందే శాసనం అని, చట్టం అని చెప్పి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారనీ అన్నారు. ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి ఇబ్బందుల వచ్చిన వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించాలనీ, భవిష్యత్తులో ఎవ్వరయినా ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.

# గాంధారిలో కారు ప్రమాదం... విద్యార్థిని మృతి.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 9:**



గాంధారి మండల కేంద్రంలో గల హిందుస్థాన్ పెట్రోల్ బంకు వద్ద కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో కారులో ఉన్న విద్యార్థిని ఒకరు మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం మండలంలోని చిన్న గుట్ట తండా కు చెందిన కుటుంబం హైదరాబాద్ లో పని నిమిత్తం వెళ్ళారు.. తమ పనులు ముగించుకుని స్వస్థలానికి బయలుదేరి వస్తున్న సమయంలో బుధవారం ఉదయం 3 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని జంతువు ఒక్కసారిగా అడ్డు రావడంతో కారు అదుపుతప్పి బోల్తా కొట్టిందని వారు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న బదావత్ పూజ(22) అక్కడికక్కడే మృతి చెందింది. కారులో ప్రయాణిస్తున్న మిగతా బాధితులు శివ కృష్ణ, శిల్ప,మౌనిక లు తీవ్ర గాయాల పాలయ్యారు. గాయపడిన ముగ్గురిని గాంధారి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం కామారెడ్డి ఆసుపత్రికి తరలించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

**సంగారెడ్డి:**సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క



తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా

తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు– పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు– సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ చెట్లు– పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి

తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు.

# దారి తప్పుతున్న "రేపటి పౌరులు".

**వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:**

" నోరు ముయ్యి .. కొజ్జా మొఖం మోడా !.... ఎక్కువ మాట్లాడకు !... కన్నావు కదా .. నా ఖర్చులకు డబ్బులు ఇవ్వాల్సిన భాద్యత నీది. అంత కంటే మించి ఏమి చేసినా సహించను. ఇప్పుడు వెంటనే క్యాబ్ కోసం 400 వెయ్యి. లేక పోతే చూడు " వాట్సాప్ పై 19 ఏళ్ళ... కూతురు తండ్రికి జారీ చేసిన హుకుం .

ఆమె చదివేది రాష్ట్రానికి నడి బొడ్డున ఉండే ఫైవ్ స్టార్ ప్రైవేట్ యూనివర్సిటీ లో..."మా యూనివర్సిటీ లో ఒక్కోరు ఎలా బతుకుతున్నారు ? నాది ఒక బతుకేనా ? వెంటనే ఫలానా కారు కొంటేనే క్లాసులకు పోతాను. లేక పొయేది లేదు " అని మొండికేసింది. తండ్రి పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన పొలాల్ని అమ్మి డెబ్బై లక్షల కారు కొన్నాడు .

ఆ కారులో ఎప్పుడూ నాలుగురైదురుగుర్ని వేసుకొని "షీ కారు" చేస్తుంది. గంజాయి, డ్రగ్స్, లిక్కర్ తన కారు పై నిఘా ఉందని తెలుసుకొని ఇప్పుడు క్యాబ్ లో... డ్రగ్స్ కేసులో పోలీస్ లకు చిక్కిన ఒకడు తన బాయ్ ఫ్రెండ్, ఇప్పుడు ఇంకొకడు.

**ప్రశ్నిస్తే అంతే సంగతులు .**

అమ్మ నిలదీస్తే .. లక్ష ముప్పై వేల రూపాయిల స్మార్ట్ ఫోన్ ... ఇంకా టీవీ పగలగొట్టింది.

మరుసటి రోజే.. లక్ష అరవై వేల ఫోన్ కొనిపించింది.

కని పెంచిన వారి ప్రేమను.. అడిగింది కొనిపించే స్థాయికి మార్చుకున్న తెలివితేటల ఆధునిక యువతి.

"నేను మీకంటే ముందు చనిపోతాను . ఉన్నన్ని రోజులు ఎంజాయ్ చెయ్యాలి" అంటుంది . ఒకటి రెండు సార్లు ఆత్మ హత్యా ప్రయత్నం చేసింది.

ఇక్కడి దాక చదివారు కదా ?

ఇప్పుడు మీకేమనిపిస్తోంది ?

ఒక క్రైమ్ స్టోరీ చదివేంత థ్రిల్లింగ్ గా ఉందా ?

"ఇది ఏ యూనివర్సిటీ ?

రాష్ట్రం నడిబొడ్డున అన్నాడే కానీ ఏ రాష్టం అని రాయలేదేంటి ?అసలు అక్కడెక్కడో జరిగితే ఇతనికి ఆ విషయం ఎలా తెలిసింది ?

పోస్ట్ లు వైరల్ కావాలంటే బాగా మసాలా ఉండాలి అని కథలు చెబుతున్నాడు... " అనుకొంటున్నారా ? లేదు. పచ్చి నిజం.

మీరు "డిజిటల్ డేజ్ పే రెంట్స్ క్లబ్" లోకి చేరినట్టే !

పులిని చూసి నక్క వాత పెట్టుకుంది అనేది పాత సామెత. ఇది కొత్త తరం తల్లితండ్రుల కథ !

మధ్య తరగతి తల్లితండ్రుల వ్యధ !

1 . నలుగురిలో గొప్పగా ఉండాలి అనే ఆలోచన.

2. పిల్లలకు ఉత్తమమయినదాన్నే ఇవ్వాలి అని పట్టుదల.

3 . పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన భూమి/ ఆస్తులు.

4 . కడుపు చించుకొంటే కాళ్లపై పడుతుంది అనే భయం

5 . కన్న పేగు తీపి

ఇవీ ఈ క్లబ్ సభ్యుల్లో కామన్ గా కనిపించే లక్షణాలు .


**విద్యా క్లబ్బులు.. గబ్బులు !**

కొత్త తరం తల్లిధండ్రుల కోసం నేడు విద్యా క్లబ్బులు వెలుస్తున్నాయి.

విద్యా సంస్థ అనే పదానికి బదులు "విద్యా క్లబ్బు" అని వాడాను.

ఇది సరి పోక పొతే... "సిన్ సిటీ" .. "పార్టీ విల్లే".. " వైస్ వర్సిటీ ".. "వ్యసన విద్యాలయం" " పాపాల నరకం "అని పేర్లు పెట్టుకోవచ్చు .

స్కూల్ దశ నుంచి యూనివర్సిటీ దాక ఫైవ్ స్టార్, సెవెన్ స్టార్ హొటల్స్ ను తలదన్నే విద్యా సంస్థలు. తల్లితండ్రి ఆస్తులను పిల్లల చదువు పేరుతొ కొల్లగొట్టే దుకాణాలు.



పది నుంచి అయిదు వందల ఎకరాల స్థలం, రాజ భవనాల్లాంటి బిల్డింగ్ లు, కోట్లాది రూపాయిల మార్కెటింగ్ ప్రకటనలు అసలు ఆ లెక్కే వేరు. భారత దేశంలో ఇప్పుడు మొత్తం 972 ఇంటర్నేషనల్ స్కూల్స్ ఉన్నాయి. ఇంటర్నేషనల్ అంటే వివిధ దేశాలనుంచి విద్యార్థులు, అధ్యాపకులు వస్తారు అనుకునేరు. నేతి బీరకాయ లో నెయ్యి ఉంటుందేమో కానీ వీటిలో ఇంటర్నేషనల్ అంటూ ఏమీ ఉండదు.

**నిలువు దోపిడీ !**

ఫీజు ... నెలకు ముప్పై వేల నుంచి రెండు లక్షల దాక ఉంటుంది. జనాభాలో కనీసం పది శాతానికికూడా నెలకు ఇంత జీతం రాదు .చాలా మంది పూర్వీకుల ఆస్తులు అమ్మి పిల్లల్ని ఇందులో చేర్పిస్తారు.

"నాణ్యమయిన విద్యా అందివ్వాలంటే ఖర్చు తప్పదు కదా ?" అని ఎవరైనా అడగొచ్చు .

పైన చెప్పిన ప్రైవేట్ యూనివర్సిటీ లో... అయిదు మహా అంటే పది శాతం ఫాకల్టీకి మాత్రమే తగినంత విద్యార్హతలు ఉంటాయి. మిగతా వారిది బోగస్ డిగ్రీలు .

**అక్కడంతా కులం కంపు .**

పొట్ట ను కట్ చేసి ఓపెన్ చేసినా అక్షరం ముక్క రాని వారు అక్కడ ప్రొఫెసర్స్ గా చెలామణి అవుతున్నారు . ఇంటర్నేషనల్ స్కూల్స్ లో పరిస్థితి బిన్నం. అక్కడి టీచర్స్ గలగలా ఇంగ్లిష్ మాట్లేడేస్తారు. అంతకు మించి ఏమీ వుండదా? అంటే మోడల్స్ తరహాలో డ్రెస్సులు, వాటి కోసం మానేజ్మెంట్ ప్రత్యేక అలవెన్సు లు ఇస్తుంది. వారు చెప్పే పాఠాలు సున్నా, ఒకరిద్దరు టీచర్స్ పాఠాలు చెప్పినా రాత్రంతా నీలి చిత్రం చూసిన కుర్రాళ్ల ద్రుష్టి ఎక్కడుంటుందో ప్రత్యేకంగా చెప్పాలా ? . వాటర్ బాటిల్ లో ఓడ్కా కలుపుకొని తాగి క్లాసులో జోగే పిల్లలు ఎంత మందో !

ఈ విద్యా క్లబ్బుల్లో... సిరి గల మా రాజులు సీట్ కొని తమ పిల్లలని చేర్పిస్తారు. ఇక్కడే మధ్య తరగతి బిల్డ్ అప్ తల్లితండ్రుల పిల్లలు

బిల్డ్ అప్ అనేది జెనెటిక్ గా వచ్చి ఉంటుంది. చేతిలో సెల్ ఫోన్, ఒంట్లో హార్మోన్స్, చుట్టూరా స్నేహితులు అంటే పీర్ ప్రెషర్ ఇక చూసుకో నా సామి రంగా !

స్కూల్ దశలోనే రోజుకు అయిదారు గంటలు స్మార్ట్



ఫోన్ పై .. వీడియో గేమ్స్ .. నీలి చిత్రాలు .. బూతుల రీల్స్ .. చాటింగ్ .. ఆన్లైన్ బెట్టింగ్. కాలేజీ దశకు వెళ్ళేటప్పటికి ఇది... ముదిరి .. గ్రూప్ సెక్స్, డ్రగ్స్, గంజాయి, ఫాన్స్ ఓన్లీ అప్ దాకా ఎదుగుతుంది .

కన్నపేగు తీపి ని ఎలా కాష్ చేసుకోవాలో వీరికి తమ సీనియర్స్ ట్రైనింగ్ ఇస్తారు. బ్లేడ్ తో చేయి కోసుకోవడం, నిద్ర మాత్రలు మింగడం, ఫ్యాన్ కు చున్నీ తగిలించడం, టీవీ లాంటి ఖరీదయిన వస్తువులు పగలగొట్టడం, తల్లి తండ్రి రహస్యాలు ట లంచం తీసుకోవడం లాంటివి ఊ బయటపెడుతాను అని బ్లాక్ మెయిల్ చేయడం, ఇవన్నీ ఒక పద్ధతిలో సాగి పోతాయి . సప్త సముద్రాల కవతల ఏకాంత దీవి, మర్రి చెట్టు తొర్రల్లో ఇవన్నీ జరగడం లేదు. నేడు కాస్త అటు ఇటుగా ప్రతి మూడు కొంపల్లో ఒకదానిలో జరిగే అడ్డగోలు బాగోతమే ఇది. ముదిరి పాకాన పడేదాకా "మా పిల్లలు ఇలాంటి వారు కాదు. చాల మంచి వారు" అనుకోవడం ప్రతి తల్లిదండ్రి చేసే పొరపాటే.

**ఐపీఎల్ క్రికెట్ ఎంజాయ్ చేస్తున్నారా ?**

అందులో వందల కొద్దీ ప్రకటనలు. అవేంటో గమనించారా ?,

రాజశ్రీ , విమల్ , కమల పసంద్.. షారుఖ్ ఖాన్ . అజయ్ దేవగన్ గుట్కా ప్రకటనలు. 2003 పొగాకు చట్టాన్ని అపహాస్యం చేస్తూ పాన్ మసాలా పేరుతో సర్రోగేట్ ప్రకటనలు .

గుట్కా సంస్కృతి ఉత్తరాదిని ఎప్పుడో కమ్మేసింది. హీరో గుట్కా తింటే ఉత్తరాది ఆడియన్స్ కు బాగా నచ్చుతాడని సుకుమారంగా పుష్ప చేత గుట్కా తినిపించిన కాలం ఇది. గుట్కా తింటే నోటి కాన్సర్ గ్యారెంటీ, ముంబై ఆసుపత్రికి కి వెళ్లినా గుండెపోటు ప్రమాదం తప్పించుకోవడం అంత వీజీ కాదు. జియో హాట్ స్టార్ లో దంచి కొట్టిన ప్రకటనలు... డ్రీం 11 , పోకర్ బాజి , మై 11 సర్కిల్ .. బెట్టింగ్ అప్స్ .

**బుర్రలోకి ఏమి వెళుతుందో అదే చేస్తున్నారు.**

నలబై పై బడిన వయసులో తమాయించుకోడం సులభం. 15 - 25 ఏళ్ళ వయసు వారి సంగతి ఏంటి ?. గుట్కా తినమని... బెట్టింగ్ చేయమని బ్రెయిన్ వాష్ చేస్తుంటే తట్టుకోగలరా ?.

ఎంజోయ్మెంట్ అంటే తాగడం .. గంజాయి .. సంభోగం... అని నేటి తరం నమ్ముతోంది. అంటే ఎవరిది పాపం ?, మీడియా వారి చేతిలో .. ప్రభుత్వాలు వారి చేతిలో !

నీకు...నీ బిడ్డ కు అండ ఎవరు ? నువ్వే.

**బతుకు బస్టాండ్ అయిపోకుండా ఉండాలంటే ..**

1 . స్కూల్ లోనో కాలేజీ లోనో పిల్లని చేర్చే ముందు .. అక్కడికి ఒక సారి వెళ్ళండి . అక్కడి విద్యార్థులు రోజుకు ఎన్ని గంటలు మొబైల్ పై గడుపుతున్నారు ? గాంజా .. గుట్కా .. బెట్టింగ్ ఇంకా ఏమేమి నడుస్తున్నాయి చూడండి, తెలుసుకోండి.

విశ్వామిత్రుడు అయినా అలాంటి వాతావరణంలో ఉంటే చెడి పోడా? ఆలోచించండి.

2 . విద్యా సంస్థ విలువను అక్కడి ఫాకల్టీ బట్టి .. వారు నేర్పే విలువలను బట్టి అంచనా వెయ్యండి.

3 . పిల్లలు చెడుదారి పట్టితే పోలీస్ సాయం తీసుకోండి. పరువు పోతుందని భయపడకండి. ధైర్యంగా ముందుకు రండి . విద్యా సంస్థ బాగోతం బయట పెట్టండి. పోలీస్ కేసు పెట్టండి. మీ బిడ్డతో

> **విద్యా క్లబ్ లుగా మారుతున్న విద్యా సంస్థలు.**
>
> **తల్లిదండ్రుల ఆస్తులను చదువుల పేరుతొ కొల్లగొట్టే దుకాణాలుగా మారుతున్న వైనం.**
>
> **నేటి విద్యా వ్యవస్థకు అద్దం పట్టే కథనం.**

సావాసం చేసి చెడకొడ్తున్న పిల్లల పై వారి తల్లితండ్రులపై కేసులు పెట్టండి. సోషల్ మీడియాలో వారి పేర్లు బహిర్గతం చెయ్యండి . కేసులు పెట్టడానికి నిరాకరిస్తే పోలీస్ ల ను న్యాయస్థానాలకు లాగండి .

4 .. "ఈ కాలం పిల్లలు .. ఏమీ చేయలేము" లాంటి నిరాశ నిస్పృహ మాటలొద్దు. పిల్లల చేతికి స్మార్ట్ ఫోన్ ఇస్తే వారి బతుకు నాశనం కావడం గ్యారెంటీ అని అందరికీ చెప్పండి .

దేశం కోసం గాంధీ కొల్లాయి కట్టాడు. భగత్ సింగ్ ఉరి కంభం ఎక్కాడు,

బోస్ జలాంతర్గామి లో వేల మైళ్ళు పయనించాడు.

**రోజు నలుగురికి ఈ మాటలు చెప్పండి.**

1 . సెల్ ఫోన్ మీ పిల్ల చేతిలో టైం బాంబు . అలాగే వదిలేస్తే కొంప మొత్తం నాశనం . వెంటనే సెల్ ఫోన్ లాగెయ్యండి .

2 . జంక్ ఫుడ్ ఆరోగ్యాన్ని నాశనం చేస్తుంది. ఇంట్లో వండితే వంట. బయట నుంచి ఆర్డర్ ఇస్తే పెంట .

3 . విద్యా సంస్థలు మీ స్టేటస్ సింబల్స్ కావు. విలువలతో కూడిన విద్యను మీ పిల్లలకు అందించండి.

ఇదేదో కాలక్షేపం కబుర్లు కావు, నిజ జీవిత వాస్తవం. ఇప్పుడు నిద్రలేవకపోతే వగచినా పట్టించుకొనేవారు వుండరు. అప్పుడు కూడా నీ దౌర్భాగ్యాన్ని సొమ్ము చేసుకొనేందుకు "డీ" అడిక్షన్ సెంటర్స్ ఊరూరా పెట్టేస్తున్నారు. కాదోయి ఏది బిజినెస్ కు అనర్హం. లక్షల్లో ఖర్చు పెట్టినా ఇసుమంత ప్రయోజనం ఉండదు.

పిల్లలనీ కన్న పాపానికి జైల్లో చిప్పకూడు తినే దౌర్భాగ్యాన్ని... కోరి డబ్బిచ్చి... కొని తెచ్చుకోవద్దు .

ఎ- అమర్ నాథ్, వ్యాస కర్త, హైదరాబాద్.